పరిగి: ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


కొడంగల్: విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

దౌల్తాబాద్ మండల కేంద్రంలో..

అన్నదాతలకు అండగా..

- కదం తొక్కిన బీఆర్ఎస్ శ్రేణులు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మహేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ సర్కార్ తీరుపై ఆగ్రహం

పరిగి, అక్టోబర్ 20: కమిటీ నివేదిక పేరిట కాంగ్రెస్ సర్కార్ రైతుబంధు ఎగ్గొట్టే ఆలోచనలో ఉందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రైతుభరోసా పేరిట ఎకరాకు రూ.15వేలు అటుంచి రూ.10వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వానాకాలం పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం పరిగిలో బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలంలో పంటలు సాగు చేసే జూన్, జూలై నెలల్లో వర్షాలు కురిసిన వెంటనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలలో జమయ్యేవన్నారు. అక్టోబర్ వచ్చినా కాంగ్రెస్ హయాంలో పెట్టుబడి సాయం అందలేదని, కమిటీ రిపోర్టు ఇచ్చేంత వరకు రైతుభరోసా డబ్బులు ఇవ్వమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చావు కబురు చల్లగా చెప్పారని మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలతో వానకాలం తోపాటు యాసంగి పంటకు రైతుభరోసా రాదని స్పష్టంగా అర్థమైందన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి సన్న వడ్లకే బోనస్ అంటుందన్నారు. సన్న వడ్లకు మార్కెట్ లో రూ.3వేలకు క్వింటాలు ధర పలుకుతుందని, అందు వల్ల ప్రభుత్వం కొనేది లేదు, బోనస్ ఇచ్చేది లేదన్నారు. కౌలు రైతులకు పెట్టు బడి సాయం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నేడు కౌలు రైతులు, భూ యజమానులు కూర్చొని మాట్లాడుకొని ఎవరికి ఇవ్వాలో చెబితే వారికే రైతు భరోసా ఇస్తామంటున్నారని విమర్శించారు. డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన వెంటనే బేషరతుగా రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని అప్పటి పీసీసీ అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, మేనిఫెస్టోలో రూ.49,500కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పి ఆగస్టు 15వ తేదీ వరకు రూ.17,800కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. 42లక్షల మంది రైతులుండగా 20లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ 9వ తేదీ వరకు వారికి రుణమాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారని అన్నారు. పీఏసీఎస్‌లో 1100 మంది రైతు లుంటే 350 మంది రైతులకే రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. రైతుబీమా సైతం ఇప్పటివరకు రెన్యూవల్ చేయలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి సంవత్సరం రూ.1200 కోట్లకు పైగా రైతు బీమాకు ప్రీమియం ప్రభుత్వం చెల్లించి, రైతులు ఏ కారణంగా చనిపోయినా రూ.5లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా కింద రెండు పంటలకు కనీసం రూ.10వేలు వెంటనే అందజేయాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రైతుభరోసా అందే వరకు, రుణమాఫీ సంపూర్ణంగా జరిగే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో 11 పర్యాయాలలో రూ.77వేల కోట్లు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాలలో నేరుగా జమ చేసినట్లు గుర్తు చేశారు. రైతులు ఏ కారణంగా మృతి చెందినా వర్తించే విధంగా రైతుబీమాను కేసీఆర్ అమలు చేశారని, రైతులు పండిం చిన పంటలు ప్రభుత్వమే కొనుగోలు చేయడం ద్వారా రైతాంగానికి భరోసా కల్పించారన్నారు. కార్యకర్తలెవరు అధైర్యపడ రాదని, ఏ ఇబ్బంది కలిగినా ఫోన్ చేస్తే తాను పరిగిలో ఉంటే పది నిముషాలు, హైదరాబాద్‌లో ఉంటే గంటలోపు మీ ముందు వాలతానని, ప్రతి కార్యకర్తకూ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బి.సుభాష్‌చందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, శ్రీనివాస్, జంగయ్య, రాంచంద్రయ్య, మాజీ ఎంపీ టీసీ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు నాగేశ్వర్, మునీర్, నాయకులు బి.రవికుమార్, మౌలానా, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మల్లేశ్, బషీర్, తాహెర్‌అలీ, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చౌడాపూర్ మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

మర్పల్లిలో..

నవాబుపేటలో..

పూడూరులో..

ధారూరులో..

కొడంగల్: తుంకిమెట్లలో..

వికారాబాద్: వికారాబాద్ జిల్లా కేంద్రంలో, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేసిన ప్రకటనపై వారు మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి, రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, రామస్వామి, మండల మైనార్టీ అధ్యక్షుడు గయాజ్, నాయకులు విజయ్‌కుమార్, అశోక్, దేవదాసు, శ్రీనివాస్‌గౌడ్, బాబ్యానాయక్, మహిపాల్, సుభాన్‌రెడ్డి, అనిల్, కిశోర్, గిరీశ్ కోఠారీ, షకిల్ తదితరులు పాల్గొన్నారు.

పూడూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నిలబెట్టు కొకపోవడం సిగ్గు చేటని మండల మాజీ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వెంకటయ్య అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే రైతు ఖాతాల్లో జమచేయాలని మన్నెగూడ చౌరస్తాలో ధర్నా చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వినోద్‌గౌడ్, రహీస్‌ఖాన్, సతీష్‌పంతులు, ఎల్.సత్యనారా యణ, రామన్న, కె.ప్రవీణ్, వినయ్‌రెడ్డి, నర్సింహులు, రవీందర్, కిరణ్ ఉన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మధుకర్ బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గఫార్, మండల ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రాచయ్య, యూత్ అధ్యక్షుడు మధుకర్, సొసైటీ డైరెక్టర్ యాదయ్య, మాజీ సర్పంచులు జైపాల్‌రెడ్డి, పాండు, పిర్యానాయక్, మాజీ ఎంపీటీసీలు మల్లేశం, రవీందర్, మిత్ర, శ్రీకాంత్, గౌస్, సొహెల్, అశోక్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు..

దౌల్తాబాద్: మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట్లా మహిపాల్ ముదిరాజ్ మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలోని ప్రధానచౌరస్తాలో నిరసన తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతమొళ్ల దయాకర్‌రెడ్డి పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఘనపురం శాంతికుమార్, వడ్లపురు షోత్తంచారి, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు డి. అనిల్, నగేశ్, రైతు మానిక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.


కులకచర్ల మండల కేంద్రంలో..

ధారూరు: ధారూలో నిర్వహించిన ఆందోళనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి మండల నాయకులు రాములు, జైపాల్ రెడ్డి, వెంకటయ్య, లక్ష్మయ్య, దేవేందర్ నాయక్, నర్సింహులు, రాజు, చిన్నయ్యగౌడ్, వివిధ గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

దోమ: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన కూడలిలో నిరసన చేపట్టారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యముదిరాజ్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాజాపాషా, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, యువ నాయకుడు మచ్చెందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, షఫీ, ఎంపీటీసీలు రాములు, నవాజ్‌రెడ్డి, విజయాంజనేయులు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

కులకచర్ల: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి ఆధ్వర్యంలో కులకచర్ల మండల కేంద్రంలో పెద్ద గేటు చౌరస్తాలో ధర్నా నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కులకచర్ల మండల బీఆర్ఎస్ నాయకులు పీరంపల్లి రాజు, సారా శ్రీనివాస్, హరికృష్ణ, నర్సింహులు, లక్ష్మయ్య, బిచ్చయ్య, తులసీరామ్ వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాం దాస్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్, మాసయ్య, అశోక్, మండల నాయకులు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమ : నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యముదిరాజ్

వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేశ సేవకు ముందుకు రావాలి

పరిగి, అక్టోబర్ 20 : ప్రతిఒక్కరు దేశభక్తిని చాటి, దేశ సేవ కోసం ముందుకు రావాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ శ్రీమాన్ తిరుమలేష్‌జీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో జరిగిన సమావేశంలో వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తిని పెంచడం, హిందూ సమాజాన్ని జాగృతం చేయడం ధ్యేయంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటి సమాజంలో పరివర్తనను తీసుకురావాలని కోరారు. దేశం మనకు ఏమిచ్చింది కాదని, మనం దేశానికి ఏమి చేశామన్నది ముఖ్యమని తెలిపారు. అంతకుముందు పరిగి పట్టణంలోని పురవీధులగుండా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పథ సంచాలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఖండ సంఘచాలక్ బ్రహ్మయ్య, అతిథి మనోహర్ వైష్ణవ్ తదితరులు పాల్గొన్నారు.



తాండూరు రోడ్లకు రూ.227.8 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, అక్టోబర్ 20: తాండూరు నియోజకవర్గం రోడ్లకు మహర్దశ కలిగింది. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రూ.227.8 కోట్లను మంజూరు చేస్తూ జీవో 812, 813 జారీ చేశారు. బషీరాబాద్-కరన్‌కోట్ రోడ్డుకు రూ.30 కోట్లు, మహబూబ్‌నగర్-చించొల్లి రోడ్డుకు రూ.35 కోట్లు, తాం దూరు-వికారాబాద్ రోడ్డుకు రూ.101 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని బీటీ రోడ్లకు సీఆర్ఆర్ కింద బొంకూర్ రుక్మాపూర్ రోడ్డుకు రూ.156 లక్షలు, బండమీదిపల్లి-రొంపల్లి రోడ్డుకు రూ.177 లక్షలు, రుక్మాపూర్ రైల్వే స్టేషన్-అన్నసాగర్ రోడ్డుకు 167 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. దీంతో పాటు టెండర్ దశలో ఉన్న రోడ్లకు కూడ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. యాలాల మండలంలోని పనులకు 15.12 కోట్లు, బషీరాబాద్ మండల పరిధిలోని పనులకు రూ.6.20 కోట్లు, తాండూరు మండల పరిధిలోని పనులకు రూ.16.30 కోట్లు, పెద్దేముల్ మండల పరిధిలోని పనులకు రూ.19.18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ యుద్ధప్రాతిపాదికన తాండూరు నియోకవర్గం అభివృద్ధికి నిధులు తీసుకు వచ్చి పనులు చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవే రుస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందరికీ అందిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.

నూతనంగా ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

పరిగి, అక్టోబర్ 20: ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని మాల మహానాడు, అంబేద్కర్ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పరిగిలో సన్మానించారు. ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన రాజేందర్, గోవర్ధన్, వెంకట్‌దాస్, నవీన్‌కుమార్, రజిత, ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నితీశ్‌లను మాల మహానాడు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బి.వెంకటయ్య, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు వివిధ మండలాల నాయకులు యాదయ్య, ఎం.శంకరయ్య, విజయకుమార్, రాజు, రాము, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచన్‌పల్లి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు నీరటి నర్సింహులు, నాయకులు ఎం.నర్సింహులు, దోమ వెంకటేశ్, కోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో పంటలు పండించాలి

అవగాహన సదస్సులో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

ధారూరు, అక్టోబర్ 20: రైతులు సేంద్రియ ఎరువులతో పంటలు పండించాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుర్గుగడ్డ లో రైతు విజయరామ్ సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో పండించిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. బుర్గుగడ్డలో రైతు విజయరామ్ పండిస్తున్న పంటలను పరిశీలించారు. అక్కడ ఉన్న వాతావరణం చాలా బాగుం దన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వికారాబాద్ జిల్లా ఉడాగా ఏర్పాటు

విలేకరుల సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పరిగి, అక్టోబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లాను అర్బన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఉడా)గా ఏర్పాటు చేసినట్లు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఉడా పరిధిలోకి జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూరు, కొడంగల్ మున్సిపాలిటీలతోపాటు అన్ని గ్రామాలు వస్తాయన్నారు. హెచ్ఎండీఏ తరహాలో జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఉడాను ఏర్పాటు చేసిందన్నారు. ఆదివారం రాత్రి పరిగిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగూరు నుంచి తాగునీరు తీసుకురానున్నట్లు తెలిపారు. జిల్లా మొత్తాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఉడాను ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి తీరుతామన్నారు. నియోజకవర్గంలో బీటీ రోడ్లకు రూ.20కోట్లు మం జూరయ్యాయని అన్నారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు పరిగి నియోజకవర్గంలో నుంచి వెళ్లేలా ముఖ్యమంత్రిని ఒప్పించానని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలకు ఔటర్ రింగ్‌రోడ్డులు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధాంతి పార్థసారథి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరశురాంరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఆంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

తాండూరు, అక్టోబర్ 20: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ కావలి రవీందర్ కుటుంబానికి చేయూతగా తోటి కానిస్టేబుళ్ల, మిత్రులు నిలిచారు. ఆదివారం తమ వంతు సహాయంగా మృతుడి కుటుంబానికి రూ.2.5 లక్షలు అందజేశారు. 2011 కానిస్టేబుల్ బ్యాచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రవీందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీందర్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు

మిత్రుడి కుటుంబానికి సాయం

పరిగి, అక్టోబర్ 20: ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన పరిగి మండలం రూప్‌ఖాన్‌పేట్ గ్రా మానికి చెందిన ఎంటికల పెంటయ్య కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలి చారు. పెం టయ్య ఆత్మహత్య చేసుకోగా పరిగి తుంకులగడ్డ లోని గురుకులంలో 1996 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, అతడి స్నేహితులు రూ.85వేలు పెంటయ్య కూతురు, కుమారుడి పేరిట పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్లను ఆదివారం వారి కుటుంబసభ్యులకు అందజేశారు. అలాగే నెలకు సరిపడా నిత్యావసరాలు అందజేశారు.

రమేశ్ కుటుంబానికి..

పెద్దేముల్, అక్టోబర్ 20 : పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన తలారి రమేశ్ శనివారం మండల కేంద్రంలో మరణించాడు. మృతి చెందిన విషయాన్ని సోషల్ మీడియా, వాట్సాప్‌ల ద్వారా తెలుసుకొన్న 2005-2006 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు స్థానిక ఫొటో స్టూడియో రవి ఆధ్వర్యంలో ఆదివారం రూ.15,700 ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమేశ్ స్నేహితులు బోయిని వెంకట్ రాములు, చాకలి వెంకటేశ్, కోళ్ల గోపాల్, పరమేశ్, గురువప్ప, ఎర్ర నర్సింహులు, లక్ష్మణ్,ప్రేమ్ కుమా ర్, శరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.